## చెరువులకు మరమ్మత్తులు చేపట్టండి



కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు.

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎమ్ జిల్లా కమిటీ సభ్యులు అచ్యుతన ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా కళ్యాణదుర్గం ఉన్నది కానీ కరువు మండల జాబితాలో నియోజకవర్గాన్ని చేర్చాలని కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటల మరమ్మత్తులు చేపట్టి పూడికతీత పనులు నిర్వహించాలని కోరుతున్నాం. మరమ్మత్తులు చేయకపోవడం వలనే భారీ వర్షాలకు నీరు చెరువులకు చేరిన తెగిపోవడం గండ్లు పడి నీరంతా వృధా అయిపోతుందన్నారు. బిటిపి ప్రాజెక్టు కాలువ కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, సచివాలయ సిబ్బంది పూర్తిగా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి చాలా సచివాలయాల్లో డబ్బులు ఇస్తే కానీ పనిచేయరు. సచివాలయ అధికారి నూతన ఇంటి మంజూరుకు రూ. 15,000 లంచం అడుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## సైబర్ నేరాలు-సోషల్ మీడియాలపై అవగాహన




సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న వైస్ ప్రిన్సిపల్ ఎంవి శేషయ్య

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త:**

ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణ్‌దుర్గం నందు కంప్యూటర్ సెన్స్ విభాగం మరియు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలు మరియు సోషల్ మీడియా వల్ల కలుగుతున్న అనర్థాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి.శేషయ్య మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల పట్ల సోషల్ మీడియాలో వివిధ రకాలుగా సైబర్ మోసాలు జరిగే విధానాల పట్ల మరియు వ్యక్తిత్వాహననం, వ్యక్తిగత ఆరోపణలు మరియు నిరాహారధమైన వివిధ రకాలైన మోసపోయే అవకాశాల పట్ల ఏవిధంగా వ్యవహరించాలని విషయాలు తెలియజేశారు. జంతు శాస్త్ర అధ్యాపకులు బి.ప్రభావతిదేవి ప్రస్తుతం సోషల్ మీడియాలో విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రసఉత్తం ఉపయోగిస్తున్న వాట్సప్ మరియు ఫేస్బుబుక్, ట్విట్టర్ ఖాతాల్లో అమ్మాయిలు తమ యొక్క ఫోటోలను అప్లోడ్ చేసే విషయంలో జాగ్రత్తపడాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చాముండేశ్వరిదేవి, సుధాకర్, రవిశంకర్, మౌనికసాయి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిగల్లు గ్రామంలో ఘనంగా ఆవుల దేవర



ఆవుల దేవరను ఊరేగిస్తున్న గ్రామస్తులు

**కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో చివరి కార్తీక సోమవారం సందర్భంగా గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఉదయం నుంచి జుంజప్ప స్వామికి ప్రత్యేక పూజలు మరియు గ్రామ చివరల్లో పశువులు, గొర్రెలు, గుడి చుట్టూ తిరగడం జరిగింది. కావున ఈ కార్యక్రమంలలో గ్రామస్థులు ఉటెంకి రామాంజి నేయులు, తలారి రామన్న, కుర్రారాము, ఉటెంకి పెద్ద రామాంజినేయులు, సి. రామాంజినేయులు, మసాలా నారాయణప్ప, బి.రాము, పూజారి ఓబయ్య, ఎర్రిస్వామి గౌడ్, తలారి అనిల్, మల్లేష్, గోవిందా, బొమ్మయ్యగౌడ్, బొమ్మయ్య, గొల్ల హరీష్, గొల్ల ప్రసాద్, వేణు, రఘు, కె.అనిల్ పాల్గొన్నారు.

## ఘనంగా దాత్రి హోమం



స్వామివారి ఉత్సవ విగ్రహాలను తీసుకువస్తున్న భక్తులు.

**రాయదుర్గం, నవంబర్ 25 ప్రభాతవార్త**

రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం గ్రామసమీపాన వెలసిన విప్రమలై శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తీక మాసం చివరి సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దాత్రి హోమంను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో ఉన్న స్వామివారికి ఉదయాన్నే సుప్రభాత సేవ, గంగపూజ, పంచామృతాభిషేకం, వస్త్ర అలంకరణ, పుష్పఅలంకరణ, ఆకుపూజ, మహా మంగళహారతి, నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని నాగుల కట్ట వద్ద దాత్రి హోమంను అర్చకులు చేపట్టారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను సర్వసుందరంగా అలంకరించి వేదమంత్రోచరణల మధ్య హోమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా కర్ణాటక మద్యం అమ్మకాలు

**పోలీసుల పర్యవేక్షణ ఉన్న కర్ణాటక మద్యం తరలింపు**

**కర్ణాటక మద్యం అమ్మకాల్లో పోలీసులు పాత్ర ఉందన్న విమర్శలు.**

**బ్రహ్మసముద్రం నవంబర్ 25 ప్రభాతవార్త.**

బ్రహ్మసముద్రం మండలంలో జోరుగా కర్ణాటక మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి కర్ణాటక సరిహద్దు గ్రామాలైన పోలేపల్లి కపడినపల్లి బొబ్బర్లపల్లి పడమటి కోటిపల్లి పాల వెంకటాపురం బైరసముద్రం చెలిమేపల్లి తదితర గ్రామాలలో కర్ణాటక మధ్యమ అమ్మకాలు జోరుగా జరుగుతున్న అన్న విమర్శలు వినిపిస్తున్నాయి కర్ణాటక మద్యం అమ్మకాలలో లాభసాటిగా ఉండటంతో గత ఐదు సంవత్సరాలలో కర్ణాటక మద్యం కు అలవాటు పడ్డ ప్రజలకు కర్ణాటక మధ్యమమ్మి లాభాలు గడించాలన్న ఉద్దేశంతో కర్ణాటక మద్యం తరలింపుదారులు పోలీసులతో సమన్వయంతో మద్యం తరలింపు అమ్మకాలు జోరుగా నిర్వహిస్తున్నారు దీనికి తోడు కొందరు పోలీసుల కర్ణాటక మద్యం తరలిస్తున్న వారితో సంబంధాలు ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి కర్ణాటక మద్యం తరలిస్తున్న వారిని పట్టుకొని వారితో బేరాలు సాగిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి

## ఆలయాల ప్రహరీ గోడల నిర్మానానికి నిధులు కేటాయించండి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న చక్రవర్తి

**కంబదూరు, నవంబర్ 25 ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని పురాతన అక్కమ్మ ఆలయం, ఆంజినేయస్వామి ఆలయాల ప్రహరీ గోడల నిర్మాణానికి నిధులు మంజూరు చేయానలి బిజెపి మాజీ మండల కన్వీనర్ చక్రవర్తి సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలోని నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ.. ఆలయాలకు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని వాపోయారు. అంతేకాకుండా పురాతన ఆలయాలకు రక్షణ కరువైందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయాలని కోరారు.

## నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడి

**కంబదూరు, నవంబర్ 25 ప్రభాతవార్త**



స్వాధీనం చేసుకున్న వాటిని చూపుతున్న పోలీసులు

ఎక్సైజ్ డిప్యూటీ, అసిస్టెంట్ కమిషనర్‌ల ఆదేశాల మేరకు కంబదూరు మండల పరిధిలోని డిచెన్నపల్లి గ్రామ శివారు ప్రాంతాల్లో సోమవారం నాటుసారా స్థావరాలపై దాడులు జరిపి 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఇన్ చార్జ్ సిఐ సునీల్‌కుమార్ మీడియాకు తెలిపారు. అదే విధంగా కుందుర్పి మండలం నిజవల్లి వద్ద ఒక వ్యక్తి కర్ణాటక మద్యం తరలిస్తుండగా 96 మద్యంపాకెట్లను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేయడంతోపాటు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య విద్యాబోధకులు లక్ష్మీనారాయణ.

**రాయదుర్గం, నవంబర్ 25 ప్రభాతవార్త:**

చలికాలంలో వచ్చే టీబీ, నిమోనియా, ఆస్మా వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల వాటి నుండి రక్షణ పొందవచ్చని ఆరోగ్య విద్యాబోధకులు లక్ష్మీనారాయణ, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. సోమవారం పట్టణంలోని మేధార్ స్ట్రీట్ పరిధిలోని 18వ వార్డు ప్రజలకు స్వచ్ఛ రాయదుర్గం స్వస్థ్య రాయదుర్గంలో భాగంగా సీజనల్ వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీ రాముడు, హెల్త్ సెక్రటరీ సుజాత, అరుణ, లలిత, సునీత, శైలజ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలి



శిక్షణ పూర్తి చేసుకున్న సర్టిఫికేట్ అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో ఎస్.ఆర్.సి అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో 100 మంది యువతక టైలరింగ్, బ్యూటిషియన్, డ్రైవింగ్, కంప్యూటర్ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం వారి శిక్షణ పూరినత చేసుకున్న యువతకు సర్టిఫికెట్, కుట్టుమిషన్లు, బ్యూటిషియన్ కిట్లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, అభయ ఫౌండేషన్ సుక్కు బాల చంద్ర, ఆడిటర్ బాలాజీ అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ అమ్మాయిలు ఎక్కడ కూడా రాజీ పడకుండా మీరు చేస్తున్న పనులలో నిబద్ధతో పని చేసి మీతో పాటు కుటుబానికి కూడా ఆదాయం వచ్చేలా చేసుకొవచ్చున్నారు ఇక్కడ యువత ఏ పనిలోనైన శ్రద్ధగా నేర్చుకొంటా రని, మీరు నేర్చుకొన్న వృత్తి మరింత అభివృద్ధికి నేర్పించాలని సూచించారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబు, వాల్మీకి డైరెక్టర్ వై పి రమేష్ ను సన్మానించిన జెడ్పిటిసి



ఎమ్మెల్యే, వాల్మీకి డైరెక్టర్ ను సన్మానిస్తున్న జెడ్పిటిసి

**బ్రహ్మసముద్రం నవంబర్ 25 ప్రభాతవార్త.**

బ్రహ్మసముద్రం మండలం జడ్పిటిసి ప్రభావతమ్మ సోమవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర వాల్మీకి సంఘం డైరెక్టర్ వై పి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దృశ్యాలువతో సన్మానించారు వాల్మీకుల అభ్యున్నతికి సహకరించి మండల అభివృద్ధికి ఎమ్మెల్యే తోడ్పాటుతో మండల అభివృద్ధిలో పయనించేలా చూడాలని కోరారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

**డి.హీరేహాళ్, నవంబర్ 25 ప్రభాతవార్త:**

తొమ్మిదిమంది పేకాటరాయుళ్లను అరెస్టుచేసి పేక ముక్కలు, నగదు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై అందించిన వివరాల మేరకు సోమవారం ఉదయం డి.హీరేహాళ్ మండలంలోని మలపనగుడి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు పేకాట శిబిరంపై దాడిచేసి గ్రామానికి చెందిన మారేష్, కరిబసప్ప, నగేష్, తిప్పేస్వామి, హనుమంతు, నింగప్ప, ఉమేష్, వన్నూరుస్వామిలతో పాటు హెచ్.సిద్దాపురంకు చెందిన తిప్పేస్వామిలను అరెస్టు చేసి వారి నుండి రూ.12,900 నగదు స్వాధీనం చేసుకొని సీజ్‌చేసి అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. నింధితులను పట్టుకోవడంలో పోలీసు సిబ్బంది నాగేష్, నాగరాజు, మోహన్, మల్లికార్జునలు పాల్గొన్నట్లు ఎస్సై చెప్పారు.

## ఉపాధ్యాయురాలిపై ఎంఇఒకు ఫిర్యాదు



ఎంఇఒకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 25 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని తాడిపత్రిరోడ్డులో వున్న ఉర్దూ స్కూల్‌లో ఉపాధ్యాయురాలు బిల్కిస్ విద్యార్థుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తోందని ప్రధానోపాధ్యాయురాలతో సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ సయ్యద్‌రసూల్, వార్డు ఇన్‌చార్జులు రసూల్, ఎస్‌ఎం బాషలు ఎంఇఒ రవి నాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఆమె బోధన చేయకుండా కేవలం సెల్‌ఫోన్‌తోనే కాలం గడుపుతోందన్నారు. విద్యార్థుల తల్లి ప్రశ్నిస్తే ఆమె నోటి దురుసుతో దుర్భాషలాడుతోందని ఆరోపించారు. ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఎంఇఒ రవికుమార్‌ను వివరణ కోరగా ఆమెపై వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి డిఇఒకు నివేదిక సమర్పించామన్నారు. తాత్కాలికంగా ఆమెను బహార్‌పేట్ ఉర్దూ స్కూల్‌కు డిప్యూటేషన్‌పై బదిలీ చేశామన్నారు.

## ఘనంగా స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 25 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో సోమవారం ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో స్త్రీ హింస నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నిజామి షాదీఖానాలో జరిగిన కార్యక్రమంలో సిడిపిఒ ఢిల్లీశ్వరి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బాల్య వివాహాలను రూపు మాపాలన్నారు. స్త్రీలపై జరిగే దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటి డైరెక్టర్ శిబా, ఎటిఎల్ నారాయణ, సిఒలు నాగమణి, లాలుస్వామి పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి



ఆటో డ్రైవర్లకు అధికారులు సూచనలు ఇస్తున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 25 ప్రభాతవార్త**

ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తమ విధులు నిర్వహించాలని గుంతకల్లు డిఎస్‌పి శ్రీనివాసులు, అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు సూచించారు. స్థానిక ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో సోమవారం ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లకు తమ కుటుంబాలు వుంటాయని జాగ్రత్తగా మీరు డ్రైవింగ్ చేస్తే ప్రయాణీకులు, వారి, మీ కుటుంబాలు క్షేమంగా వుంటాయన్న అంశాన్ని డ్రైవర్లు గుర్తించుకోవాలన్నారు. అనంతరం పలు ట్రాఫిక్ నిబంధనలు, రవాణాశాఖ నిబంధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ రిజర్వ్ స్థలాలను సంరక్షించండి

**-స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్న కౌన్సిలర్లు**



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌కుమార్‌గౌడ్

**గుంతకల్లు, నవంబర్ 25 పభాతవార్త**

ప్రజా ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన మున్సిపల్ రిజర్వ్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంరక్షించాలని కౌన్సిలర్ పవన్‌కుమార్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యులు గిడ్డమాబు అన్నారు. రిజర్వ్ స్థలాలను గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశభవనంలో చైర్‌పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని ఆరోపించారు. ఎస్‌ఎస్ ట్యాంక్ పరిసర ప్రాంతంతో పాటు పలు చోట్ల స్థలాలను కబ్జా చేస్తున్నారన్నారు. కసాపురం వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారిందని దీంతో వాహనాల చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థతో పాటు పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని ప్రస్తుతం మంజూరైన 94 లక్షలతో డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరిచి అనారోగ్యాల నుండి ప్రజలను కాపాడాలని కౌన్సిలర్ కృపాకర్ కోరారు. అంతకుముందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన రెవెన్యూ ఆఫీసర్ ఏ.తారక్‌నాథ్‌పై అనేక ఆరోపణలు వున్నాయని ఆయనను సరెండర్ చేయాలని మెజార్టీ కౌన్సిలర్లు కోరారు. దీంతో చైర్‌పర్సన్ భవాని అధికారులతో చర్చించేందుకు సమావేశాన్ని అరగంట వాయిదా వేశారు. అనంతరం రెవెన్యూ ఆఫీసర్‌ను సరెండర్ చేయాలన్న ప్రతిపాదనలను డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (డిఎంఎ)కు పంపేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో కమీషనర్ నయీమ్‌అహమ్మద్, ఎంఇ లీలాకృష్ణప్రసాద్, డిఇ సురేష్, అసిస్టెంట్ సిటీప్లానర్ శ్రీనివాసులు, మెప్మా ఆఫీసర్ మోహన్, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ అబ్బుల్‌సత్తార్, రెవెన్యూ ఆఫీసర్ తారక్‌నాథ్, ఆర్‌ఐ ఎర్రిస్వామి, ఏఇ హరికృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు హరినాథ్, గోవిందు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 38 పిటీషన్లు

**పుట్టపర్తి (కల్చరల్), నవంబర్ 25, ప్రభాతవార్త**




ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి

జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన “ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక“ ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమంలో 38 పిటిషన్లు వచ్చాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్‌పి వి.రత్న ఆధ్వర్యంలో నిర్వహించి, జిల్లా నలమూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్‌పి ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి, సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి , డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణం పూర్తి అయినా ప్రారంభానికి నోచుకోని సచివాలయం..!

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**



నిర్మాణం పూర్తి అయిన ఉరవకొండ సచివాలయం-4 నూతన భవన సముదాయం

పట్టణంలోని లత్త వరం రోడ్డులోగల పంచాయతీ క్వార్టర్స్ ఆవరణంలో నూతనంగా చేపట్టిన సచివాలయం-4 నిర్మాణం పూర్తి అయి నెలలు గడిచి పోతున్నా ప్రారంభించ కపోవడం విమర్శలకు తావిస్తోంది. గత వై ఎ స్సా ర్ సీ పీ ప్రభుత్వం పాలనను ప్రజలను మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అదేక్రమంలో జనాభాకు తగట్టు సచివాలయాలను ఏర్పాటు చేసింది. ఉరవకొండలో ఐదు సచివాలయాలను తాత్కాలికంగా అద్దె భవనాల్లో ఏర్పాటుచేసి ఆపై శాశ్వత భవనాల నిర్మాణాలకు ఒక్కొ భవన సముదాయానికి 40 లక్షల రూపాయలను కేటాయించింది. ఈ క్రమంలోనే పంచాయతీ క్వార్టర్స్ ఆవరణంలో సచివాలయం-4 భవన నిర్మాణం జరుగగా 90శాతానికిపైగానే పనులు పూర్తి అయ్యాయి. తుది మెరుగులుదిద్దితే భవనాన్ని వినియోగించుకునే వీలుండగా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆదిశగా చర్యలు చేపట్టడంలేదు. కొత్త సచివాలయ భవనం ప్రారంభానికి ముందే పాడవ్వాల్సిన దుస్థితి నెలకొంటోంది. ఇప్పటి భవనంపై గుర్తు తెలియని వ్యక్తులు పిచ్చిరాతలు రాయగా ఇలాగే వదిలేయకుండా భవనంను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుత్తం సచివాలయం-4 అద్దె భవనంలో నిర్వహిస్తుండగా నెలకు 15వేల రూపాయలు అద్దెను మేజర్ గ్రామ పంచాయతీ చెల్లిస్తోందని సమాచారం.

## చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**



మృతిచెందిన కౌలు రైతు బెస్త ఎర్రిస్వామి

మండల పరిధిలోని చిన్న కౌకుంట్ల గ్రామానికి చెందిన కౌలు రైతు బెస్త ఎర్రిస్వామి (38) చికిత్స పొందుతూ మృతి చెందాడు. వ్యవసాయం కోసం చేసిన అప్పుల భారం అధికం కావడంతో ఆయన ఈనెల 23వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 10 గంటల సమయంలో అనంతపురంలోని సర్వజన ఆస్పత్రిలో మృతి చెందాడు. మృతుడు గ్రామంలో 8 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అందులో వేరుసెనగ ఇతరత్రా పంటలను సాగు చేశాడని అయితే ప్రకృతి వైపరీత్యాలు ఇతరత్రా కారణాలతో పంటలు చేతికందక 10 లక్షల రూపాయల వరకు అప్పులు పేరుకుపోయినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. దీంతో అప్పులను ఎలా తీర్చాలని నిత్యం మదనపడేవాడని ఈ క్రమంలోనే జీవితంపై విరక్తితో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య జ్యోతి, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు బెస్త ఎర్రి స్వామి మృతదేహానికి శవ పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఇష్టారాజ్యంగా స్పీడ్ బ్రేకర్లు..



ఇష్టారాజ్యంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసిన దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**

పట్టణంలోని లత్తవరం రోడ్డులోగల తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంవద్ద ఇష్టారాజ్యంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటవుతున్నాయి. ఇప్పటి కళ్యాణ మండపం ముందు రెండు స్పీడ్ బ్రేకర్లు ఉండగా తాజాగా మరో రెండు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమ కళ్యాణ మండపంలో జరిగే వివాహాది శుభకార్యాలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవడంకోసం ప్రధాన రోడ్డులో అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం ఏంటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా కళ్యాణ మండపంలో ఏదైనా శుభకార్యం జరిగిందంటే చాటు రోడ్డు మొత్తాన్ని మూసివేస్తున్నారని అయినా ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. కాగా ఈ విషయమై మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా తాము డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసుకోవడానికి మాత్రమే అనుమతులిచ్చామని స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుపై చర్యలు తీసుకుంటామన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న రమణయ్య

**గుంతకల్లు, నవంబర్ 25 ప్రభాతవార్త**

డిసెంబర్ 1న అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో తలపెట్టిన యుటిఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రమణయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక డాక్టర్ రాజేంద్రప్రసాద్ పురపాలక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. 2024 ఆగస్టు 10 నాటికి 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలతో పాటు మరిన్ని సమస్యలను ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, పట్టణ గౌరవాధ్యక్షులు మల్లికార్జున, జిల్లా కౌన్సిలర్ శంకరయ్య, యుటిఎఫ్ కార్యకర్తలు చిన్నరంగన్న, విశ్వేశ్వరబాబు, నిర్మల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం, శిక్షార్హమని వైద్యాధికారి డాక్టర్ పావని అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో సోమవారం నెలవారి సెక్టార్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టడానికి తీసుకొచ్చిన పీసీ పీఎన్‌డీటీ చట్టం గురించి ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బాల్య వివాహాలు చేయడంవల్ల కలిగే దుష్ప్రభావాలు, అనారోగ్య సమస్యలను వివరించాలన్నారు. ఎన్‌సీడీ సర్వేను వేగవంతం చేయాలని, ప్రతిరోజూ 5 గృహాల సర్వే పూర్తి చేయాలన్నారు. విలేజ్ హెల్త్ న్యూట్రీషన్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్‌ఎండీ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, సర్వలత, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

07ATP25_07ATP25.qxd 25-11-2024 PM 11:43 Page 1



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మహిళా సాధికారిత డైరెక్టర్ విశాలా ఫెర్రర్**



మాట్లాడుతున్న విశాలా ఫెర్రర్

**కనగానపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సాధికారిత డైరెక్టర్ విశాల ఫెర్రర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి మహిళా సాధికారిత డైరెక్టర్ విశాల ఫెర్రర్ తో పాటు ఎంపీడీవో అనిల్ కుమార్, ఎస్సై మహమ్మద్ రిజ్వాన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాల ఫెర్రర్ మాట్లాడుతూ మహిళలు చదువు తోపాటు ఆర్థికంగా సామాజికంగా చైతన్యం రావాలని పిల్లలను బాగా చదివించుకోవాలని చిన్న వయసులోనే పెళ్లిళ్ల చేయడం లాంటివి చేయరాదని అందరితోనూ స్నేహభావంతో మెలగాలని అలాగే మహిళలకు ఏదైనా వేధింపులు, హింసలు లాంటి ఇబ్బందులకు గురైనట్లయితే చట్టాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా ముందుకెళ్లాలని మహిళలకు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి రీజియన్ ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ ప్రమీల, మామిళ్ళపల్లి ఏరియా ఏటీఎల్ పద్మావతి, సీఈవోలు సురేష్ ,లక్ష్మీ, రామకృష్ణ, వెంకటేష్, మురళి, శ్రీదేవి, మహిళలు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ అంటే అధికారులకు అంత చులకన



తహసిల్దార్ జీవి ప్రసాద్ తో వాగ్వాదం చేస్తున్న రైతు సంఘం నాయకులు

**కనగానపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం గ్రీవెన్స్ డేకు తహసిల్దార్ జీవి ప్రసాద్, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ప్రశాంతి, వెలుగు ఏపీఎం హేమలత, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మంజునాథ, తప్ప మిగతా శాఖ అధికారులు అందరూ గైర్హాజరుపై సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బెల్లం మహదేవ్, సిపిఎం మండల కార్యదర్శి కదిరప్ప, సిపిఐ మండల కార్యదర్శి మెండం బాలరాజు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలగొండ మల్లికార్జున లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సోమవారం గ్రీవెన్స్ నిర్వహిస్తూ అధికారులను ఒక చోటికి తెచ్చి సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్ డే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడితే వివిధ శాఖల అధికారుల ప్రతి గ్రీవెన్స్ కు గైర్హాజరైతే సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తహసిల్దార్ జి వి ప్రసాద్ తో రైతు సంఘం నాయకులు వాగ్వివాదం చేశారు. ఇప్పటికైనా గైర్హాజరైన అధికారుల పై చర్యలు తీసుకుని విధంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని తహసిల్దారు జీవి ప్రసాద్ కు వారు మాట్లాడారు. జీవి ప్రసాద్ మాట్లాడుతూ గైర్హాజరైన అధికారులపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు 50% ఫీజు రాయితీ



సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప

**కొత్తచెరువు నవంబర్ 25 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు ఆన్ ఎ యి డెడ్ గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్యాల కరస్పాండెంట్లకి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకి 50 శాతం ఫీజు రాయితీ తో ఉచిత విద్య ను 202425 విద్యా సంవత్సరానికి అందించాలని డి ఈ ఓ జి కిష్టప్ప ఆయా పాఠశాల యాజమాన్యాలకు ఆదేశించారు ఆగస్టు నెలలో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ప్రధాన కార్యదర్శి బాబు ఐజే యు కౌన్సిల్ సభ్యులు. శ్రీనివాసులు ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు లెక్కల హరి మరియు కౌన్సిల్ సభ్యులు కలసి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు కరువు ప్రాంతమైన సత్యసాయి జిల్లాలో జర్నలిస్టులు తమ పిల్లలకు ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించారు అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ డీఈవో జి క్రిష్టప్ప కి జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అమలయేల చూడాలని ఆదేశించారు ఈ మేరకు డిఈఓ స్పందిస్తూ నవంబర్ 25వ తేదీ జిల్లా వ్యాప్తంగా విద్య అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 ఫీజు రాయితీ ఆమోదించే విధంగా ప్రైవేటు పాఠశాలలు చర్యలు తీసుకోవాలని డీఈవో ఆదేశించారు ఆయా మండలాల్లో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు 50 ఫీజు రాయితీ అందేలా చూడాలని ఎంఈఓల ను ఆదేశించారు.

## శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పుట్టపర్తి టౌన్ నవంబర్ 25 ప్రభాత వార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ (ఆయాలు) వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా శానిటేషన్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సరోజ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా వర్కర్లకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. కేవలం 6000 రూపాయల వేతనంతో ఏళ్ల తరబడి పనిచేస్తున్నారన్నారు. కనీస వేతనం చట్టం ప్రకారం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అనంతరం కలెక్టర్ టీఎస్ చేతనకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 28న సాధారణ సర్వసభ్య సమావేశం

**ఎంపీడీవో నటరాజ్**

**కొత్తచెరువు నవంబర్ 25 ప్రభాతవార్త**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు మండల పరిషత్ అధ్యక్షులు జి గాయత్రి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఇన్చార్జ్ ఎంపీడీవో నటరాజ్ తెలిపారు

ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన తెలిపారు గైరహాజరైనచో శాఖ పరమైన చర్యలు తప్పమన్నారు ఈ సర్వసభ్య సమావేశంలో ముఖ్యంగా రెవెన్యూ వ్యవసాయం విద్యుత్ విద్య వైద్యం హౌసింగ్ తదితర శాఖలు లో ఎజెండాలో ఉన్న అంశాల పైన చర్చించబడుతాయన్నారు

## సెస్సు బకాయిలు సకాలంలో చెల్లించండి

**జీతాలు అందక గ్రంథాలయ ఉద్యోగుల అగచాట్లు**

**కొత్తచెరువు నవంబర్ 25 ప్రభాతవార్త**

ఉమ్మడి జిల్లాల నుంచి పంచాయితీలు,మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ద్వారా పౌర గ్రంథాలయాలకు రావల్సిన సెస్సు సకాలంలో చెల్లించక పోవడంవల్ల గ్రంథాలయాల నిర్వహణ కష్టసాధ్యంగా ఉందని గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జయరాం అన్నారు,

ప్రజలనుండి పంచాయితీలు మున్సి పాలిటీలు కార్పొరేషన్లు పన్ను పసులు చేస్తున్నాయని అయితే గత ప్రభుత్వం సకాలంలో గ్రంథాలయాలకు సేస్సు జమచేయక పోవడం వల్ల కోట్లలో బకా యిలు గ్రంథాలయ సంస్థకు రావాల్సి ఉందన్నారు కావున వెంటనే చెల్లించాలని అంతేకాకుండా అక్టోబరు నెలలో ఉద్యోగులకు రావల్సి న జీతాలు ఇంతవరకు రాలేదని ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించేందుకు గ్రంథాలయ సంస్థను 010 పద్దు క్రిందకు తీసుకు రావాలని ప్రభుత్వానినీ ఆయన విజ్ఞప్తి చేశారు.

## కొండ పోరంబోకు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

**కంబదూరు, నవంబర్ 25 ప్రభాతవార్త**



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ జేపసి మండల అధ్యక్షులు రమేష్

కంబదూరు మండల కేంద్రంలోని 243 సర్వే నెంబర్‌లో అన్యాక్రాంతమవుతున్న కొండాపురం బోకు ప్రభుత్వ భూములను కాపాడాలని ఎస్సీ, ఎస్టీ, జేపసి మండలాధ్యక్షులు డాబా రమేష్ ఆధ్వర్యంలో సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములు సర్వే నెంబర్లను మార్చి ఆన్‌లైన్‌లో వారి పేరిట నమోదు చేసుకుంటున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకుని విచారణ చేపట్టాలని కోరారు.

## మృతుడి పేరు మీద ఆర్థిక సహాయం.



ఆర్థిక సహాయం అందిస్తున్న ట్యాక్సీ యునియన్ సభ్యులు

**రాయదుర్గం, నవంబర్ 25 ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన ట్యాక్సీడ్రైవర్ అబ్దుల్లా గత నెల క్రితం మరణించడంతో మృతుని పేరుమీద రాయదుర్గం ట్యాక్సీ యునియన్ సభ్యుల నిర్ణయం మేరకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ నేపథ్యంలో సోమవారం పట్టణంలోని జామియా అన్వరుల్ మద్రాసా కు చెందిన ఒక విద్యార్థికి ఏడాది ఖుర్చును ఓనర్ కిరణ్ కుమార్ రూ.10,200 మద్రాసా ప్రిన్సిపాల్ ముఫ్తి నూర్ మొహమ్మద్ కు అందించారు. అనంతరం మద్రాసా కమిటీ సభ్యులు జక్రియా సాబ్ మాట్లాడుతూ మృాతుడి పేరుమీద సహాయం చేయడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్యాక్సీ యునియన్ సభ్యులు రామంజీ, తిప్పేస్వామి, ప్రగతి బాష, తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువలను బాగుచేయండి

**- కమీషనర్‌కు తిలక్‌నగర్‌వాసుల వినతి**



శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడుతున్న కాలనీ మహిళలు

**గుంతకల్లు, నవంబర్ 25 ప్రభాతవార్త**

పట్టణంలోని తిలక్‌నగరంలో మురుగుకాలువలు అధ్వాన్నంగా తయారయ్యాయని వాటిని బాగుచేయాలని కోరుతూ సోమవారం తిలక్‌నగర్‌కాలనీవాసులు మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్‌కు విన్నవించారు. కాలనీలో ప్రస్తుతం వున్న డ్రైనేజి కాలువలు దెబ్బతినడంతో మురుగునీరు కాలువల్లో వుండి దోమలు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయన్నారు. అలాగే కొందరు మరుగుదొడ్ల పైపులను డ్రైనేజిలోకి కలపడంతో పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైందన్నారు. వీటికి తోడు పారిశుద్ధ్య పనులను ఏ రెండు మూడు నెలలకు ఒకమారు చేస్తుండడంతో కాలనీలో పారిశుద్ధ్యం లోపించిందన్నారు. చలికాలం కావడంతో దోమలు కుట్టి చాలా మంది రోగాల బారినపడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. అంతకుముందు శానిటేషన్ సెక్షన్‌కు మహిళలు చేరుకుని అధికారులను నిలదీశారు. వినతిపత్రం అందచేసిన వారిలో బి.రాధ, అరుణ, రంగమ్మ, శాంతి, బసమ్మ, ఈరక్క, లక్ష్మి, తదితరులు వున్నారు.

## చురుగ్గా సిమెంట్ రోడ్డు పనులు



సిమెంట్ రోడ్డు వేస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం నవంబర్ 25 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలం లోని సంతేకొండాపురం పంచాయతీ లో స్థానిక ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు గారి ఆదేశాల మేరకు కన్వీనర్ శ్రీరాములు సూచన మేరకు కోనాపురం గ్రామం లో అభివృద్ధి దిశగా కొనసాగుతున్న పనులను దగ్గర ఉండి పరవేక్షిస్తున్న స్థానిక సర్పంచ్ వనిత మల్లి ఆధ్వర్యంలో గ్రామలలో చురుగ్గా పనులు జరుతున్నాయి గ్రామాలలో సిసి రోడ్లు మరుగుదొడ్లు నిర్మించి 100 ఓడిఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎస్ కొండాపురం సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున ఈ కార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ అధికారి విజయకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అనిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ లలిత అగ్రికల్చర్ అసిస్టెంట్ ముజాహిద్ నాయకులు మజీ ఎంపీటీసీ కరేగౌడ అక్కన్న గోపి ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్ద కోట్ల చౌడమ్మ జాతర

**తాడిమర్రి, నవంబర్ 25 ప్రభాతవార్త**



తలపై జ్యోతి ఉంచుకుని నాట్యం చేస్తున్న దృశ్యం

పెద్దకోట్ల గ్రామంలో ప్రతి సంవత్సరం కార్తిక మాసం చివరి వారంలో నిర్వహించే పెద్ద కోట్ల చౌడమ్మ జాతర వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో చౌడమ్మ దేవతకు పంచామృతాభిషేకం నిర్వహించి పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి వంశస్తులు తలపై జ్యోతులను ఉంచుకుని గ్రామమంతా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, కపిల్‌రెడ్డి, వందలాది మంది గ్రామ ప్రజలు భక్తులు, పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అమ్మవారికి కానుకలు సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా భక్త కనకదాసు వేడుకలు

**బ్రహ్మసముద్రం నవంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆరాధ్య దైవం భక్త కనకదాసు వేడుకలు ఘనంగా నిర్వహించారు కురువ కుల పెద్దల సమక్షంలో భక్త కనకదాసు కు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం డీజే వేడుకలను ప్రజలు కురువను నృత్యాలతో సంతోషంగా భక్త కనకదాసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

## సమన్వయంతో ఎంఎస్ఎంఈ సర్వేను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్**

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మరియు మధ్యతర పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) సర్వేను ఈనెల 29 నుండి పునః ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో సర్వేను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ భవనంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ అవగాహన సర్వే ప్రయోజనాలు, వ్యాపార మరియు సేవ కార్యకలాపాల వివరాలతో కూడిన సమాచార ప్రచార కరపత్రాల సామాగ్రిని, వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతంలో స్థాపించిన అన్ని సాధారణ వ్యాపార సంస్థలు ఎం ఎస్ ఎం ఈ యూనిట్లు సర్వేలో నమోదు అవుతాయని సర్వేలో భాగంగా వివిధ రకాలైన వ్యాపార కార్యకలాపాలు సేవా కార్యకలాపాలు మరియు తయారీ కార్యకలాపాల మీద సమగ్రంగా సర్వే చేపడుతుందన్నారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకుని అవకాశం ఉందన్నారు. అందువల్ల పరిశ్రమల శాఖ ద్వారా క్షేత్రస్థాయిలో వాణిజ్య వ్యాపార, సేవారంగ సంస్థలు మరియు ఉత్పత్తిదారులకు సర్వేపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే పరిశ్రమల శాఖ తో పాటు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు , చేనేత జౌళి శాఖ, కమర్షియల్ టాక్స్, ఐలా,సర్వేలో భాగంగా వార్డు, గ్రామ సచివాలయ సిబ్బంది సమన్వయంతో ఎంఎస్ఎంఈ సర్వేను విజయవంతం చేయాలన్నారు.

## ఆవుల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని

**కుందుర్పి, నవంబర్ 25 ప్రభాతవార్త**



ఆవుల జాతరలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

అనంతపురం జిల్లా కుందుర్పి మండల మహంతపురం గ్రామస్తులు, యాదవ సోదరుల ఆహ్వానం మేరకు ఆవుల జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు, యాదవ సోదరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈరన్న స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులను తీసుకున్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త**

భారత రాజా ్యంగ దినోత్సవం ఉత్సవాల వేడుకలు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు శైలజా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు సునీత విద్యార్థులతో నమూనాలను తయారు చేయించి ప్రదర్శించారని తెలిపారు. విద్యార్థుల ఆలోచన విధానం, ప్రతిభ జాతీయ భవనాలతో కలిగిస్తూ జాతి ఐక్యతకు తోడ్పడే విధంగా నమూనాలు ఉన్నాయని తెలియజేశారు. రాజ్యాంగ హక్కులు బాధ్యతలు, భారత దేశ ప్రజల జీవన విధానంలోని అంశాలతో కూడుకున్న నమూనాలని, టీచర్ సునీత ప్రోత్సహిస్తూ సృజనాత్మకతను కలిగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసిస్తూ భవిష్యత్తులో రాజ్యాంగ నిబంధనలు అందరూ పాటించి మెలగాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నతస్థాయి భారత వ్యవస్థ కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, హిందీ పండిట్ వేణుగోపాల్, హేమలత, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, హరికృష్ణ, ప్రసాద్, నాగేంద్ర, నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా ఈరన్న జాతర మహోత్సవం



**కుందుర్పి, నవంబర్ 25 ప్రభాతవార్త**

కుందుర్పి మండల పరిధిలో మాంతపురం గ్రామంలో గ్రామ ప్రజలు ఈరన్న జాతర ఘనంగా జరుపుకున్నారు. ఈరన్న జాతరకు వందలాది మంది కర్ణాటక నుంచి భక్తాదులు తలివచ్చారని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు నరసింహప్ప,మాజీ ఎంపిటిసి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.

ఈరన్న జాతరను నిర్వహిస్తున్న దృశ్యం

## భవ నిర్మాణ కార్మిక సంఘం మాజీ అధ్యక్షడిపై దాడి

**ధర్మవరం, నవంబర్ 25 ప్రభాతవార్త**



గాయపడ్డ ఈశ్వరయ్య

ధర్మవరం బేల్దారి సంఘం మాజీ అధ్యక్షులు ఈశ్వరయ్యపై ప్రస్తుత అధ్యక్ష కార్యవర్గ సభ్యులు పాత సంఘానికి సంబంధించిన పుస్తకాలు ఇవ్వలేదని ప్రస్తుత అధ్యక్షులు కత్తే నాగరాజు వర్గం దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన మేరకు వివరాలు చూసినట్లైతే పట్టణానికి చెందిన ముక్తమ్ ఈశ్వరయ్య గతంలో బేల్దారి సంఘం అధ్యక్షుడిగా పని చేశారు. అనంతరం నూతన అధ్యక్షునిగా కత్తె నాగరాజు నియమించ బడ్డారు. ఈ మధ్య కాలంలోనే నూతనంగా ఎంపికైన కమిటీకి పాత కమిటీకి సంబం ధించి అకౌంట్ పుస్తకాలు, వివరాలు అందజేయాలని పాత సంఘం నాయకులను కోరారు. ఈ పుస్తకాల విషయంలో గత కొన్ని నెలలుగా గొడవలు జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగానే మాజీ అధ్యక్షులు ఈశ్వరయ్య పై కత్తి నాగరాజు, కత్తె ప్రసాద్, రఘు, లక్ష్మణ మరికొందరు ఇరు వర్గాలు పరస్పర దాడులు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో ఈశ్వరయ్య నాగరాజులకు తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. వీరిని వెంటనే ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తదుపరి పరస్పరం ఇరువురు ఫిర్యాదులు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## కంప్యూటర్ శిక్షణ సద్వినియోగం చేసుకోండి

**ధర్మవరం రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ క ళాశాల (గుట్టకింద పల్లి)లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ ఏర్పాటులో భాగంగా ఉచితకంప్యూటర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి.హరికృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ శిక్షణా తరగతులు డిసెంబర్ రెండవ తేదీ నుంచి ఆఫీస్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ కోర్సును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు పదవ తరగతి, ఇంటర్ ఉత్తీర్ణత, డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీలో బిఏ అండ్ బికాం చేసి ఆసక్తి కలిగిన యువతీ యువకులు నమోదు చేసుకోవాలని తెలిపారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశమును కూడా కల్పించబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9182288465కు కానీ నేరుగా కళాశాలలో కూడా సంప్రదించవచ్చునని తెలిపారు.

## కాషాయదళంలో కలిసిన ఆ ముగ్గురు

**- వడల చంద్రశేఖర్‌రెడ్డి, గాండ్ల జికె జగన్‌మోహన్, విజయ్‌కుమార్‌రెడ్డిలు పార్టీలో చేరిక**



మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన గోరంట్ల వాసులు

**గోరంట్ల, నవంబర్ 25 ప్రభాతవార్త**

గోరంట్ల మండలానికి చెందిన నాటి వైసిపి నాయకులు వడల చంద్రశేఖర్‌రెడ్డి, గాండ్ల జగన్‌మోహన్, విజయ్‌కుమార్‌రెడ్డిలు సోమవారం భారతీయ జనతాపార్టీలో చేరారు. ఈ సందర్భంగా ధర్మవరంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో శ్రీసత్యసాయి జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో రాష్ట్ర విద్య, వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. గోరంట్లకు చెందిన వడల చంద్రశేఖర్‌రెడ్డి, గాండ్ల జికె జగన్‌మోహన్, విజయ్‌కుమార్‌రెడ్డికి కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మల జన్మదినం కానుకగా 70 మంది పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



నిమ్మల చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, నవంబర్ 25 పభాతవార్త**

మాజీ ఎంపి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప జన్మదినాన్ని పురస్కరించుకుని సమాజసేవకుడు, వృద్ధాశ్రమ నిర్వాహకుడు శ్రవణ్‌కుమార్ 70 మంది పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి తన సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని నిమ్మల కిష్టప్ప నివాసంలో శ్రవణ్‌కుమార్ ఆయనకు పూలమాలలు వేసి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం గోరంట్ల మైదుకూరు పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న 70 మందికి నిమ్మల కిష్టప్ప చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, అగిసం నాగరాజు, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథరెడ్డి, నిమ్మల శ్రీధర్, మాజీ మండల కన్వీనర్ సుబ్రమణ్యం, పసుపులేటి శ్రీనివాసులు, సింగిరెడ్డిపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బాలికలు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**అమరాపురం, నవంబర్ 25 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సిలతో బోధన సిబ్బంది

మండలంలోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి పిలుపునిచ్చారు. గురుకుల బాలికల పాఠశాలను సోమవారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల అధ్యాపక బృందంతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందచేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి తదితర ఇతర సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మావతి, బోధన, బోధనేతర సిబ్బంది తమ సమస్యలను వారి దృష్టికి తీసుకుని వచ్చారు.

## మల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**కొత్తచెరువు నవంబర్ 25 ప్రభాతవార్త**

కొత్తచెరువు మండల నారేపల్లి పంచాయతీ కదిర ప్ప పల్లి సమీపంలో మల్లప్ప కొండలలో వెలసిన పురాతనమైన ఆలయం శ్రీ మల్లేశ్వరుడు కి ప్రతి కార్తీక మాసం చివరి సోమవారం లో పూజలందుకోవడం ఒక ఆనవాయితీ నేటి కి చుట్టుపక్కల మండలాల నుంచి భక్తాదులు పెద్ద సంఖ్యలో కొండపైకి ఎక్కి స్వామివారికి అభిషేకం దీపాలు వెలిగించడం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ అన్న ప్రసాదాలు స్వీకరించి స్వామివారికి మొక్కుబడులు తీర్చుకోవడం జరుగుతుంది ప్రతి సంవత్సరం బుచ్చయ్య గారి పల్లి గ్రామానికి చెందిన ఆలయ నిర్వాహకులు శ్రీనివాసులు పూజారులు కలసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఒక ఆనవాయితీగా వస్తున్న అని వారి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల కేంద్రంలో శివాలయాలు.... కొత్తచెరువు మండల కేంద్రంలో కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో భక్తాదులు పెద్ద ఎత్తున దేవాలయాలకు తరలివచ్చారు సోమేశ్వరాలయం ,సంగమేశ్వర ఆలయంలో పురోహితులు సాయి కృష్ణ శ్రీ సంగమేశ్వరుడికి అభిషేకం అనంతరం ప్రత్యేక అలంకరణ పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయాలకు ఇచ్చేసిన పత్రాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## టిసి వరుణ్ ప్రమాణస్వీకారానికి తరలివెళ్లిన జనసైనికులు

**చిలమత్తూరు, నవంబర్ 25 ప్రభాతవార్త**

జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ అహుడా చైర్మన్‌గా ప్రమాణస్వీకార కార్యక్రమానికి మండల జనసైనికులు తరలివెళ్లారు. ఇందులో భాగంగా హిందూపురం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్, జిల్లా కార్యదర్శి ఏవి రమణ, హిందూపురం పట్టణ అధ్యక్షులు కొల్లకుంట శేఖర్, భాస్కర్, చలపతి, లేపాక్షి మండల లోకేష్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు, రేపు జోనల్ లెవెల్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీలు

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**

పట్టణంలోని జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈనెల 26, 27 తేదీల్లో రెండు రోజులపాటు అనంతపురం జోనల్ లెవెల్ జూడో ఛాంపియన్‌షిప్ (బాలుర, బాలికలు) పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎన్‌ఐఎస్ జూడో కోచ్ వై.పురుషోత్తం తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ పోటీల్లో రుద్రంపేట జెడ్పీహెచ్‌ఎస్, ఉరవకొండ కేజీబీవీ, పెనకచర్ల జెడ్పీహెచ్‌ఎస్, అనంతపురం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, ఉరవకొండ జూడో క్లబ్, పామిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాల్గొంటాయన్నారు. జూడో క్లబ్బుల పరిధిలోని పాఠశాలల్లో జూడోపై ఆసక్తిగలవారు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికేట్లు, మెడల్స్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ అందిస్తామన్నారు. అదే క్రమంలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులను ఆర్డీటీ స్టేడియంలో జరిగే సెంట్రల్ జోన్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వై.పురుషోత్తం తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నంబర్ 97017 74625కు సంప్రదించాలని కోరారు.

